www.aknu.edu.in
nannayavani@aknu.edu.in
nannayanewstv
Adikavi Nannaya University
9701293231

విశ్వవిద్యాలయ స్థాయి తొలి తెలుగు వార పత్రిక

# నన్నయ వాణి

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం - ఆంధ్రప్రదేశ్

గౌరవ సంపాదకులు
ఆచార్య మొక్కా జగన్నాథరావు
ఉపకులపతి

ప్రధాన సంపాదకులు
ఆచార్య తుపాకుల అశోక్
కుల సచివులు

సంపాదకులు
డా.తలారి వాసు, సహాయాచార్య, తెలుగు శాఖ
పువ్వల ఆనంద్, ప్రజా సంబంధాల అధికారి, కోఆర్డినేటర్, మీడియా సెల్

సంపుటి : 1 | సంచిక : 41 | 26-07-2021 | పుటలు : 4

# నన్నయకు ఎ.ఐ.సి.టి.ఇ గుర్తింపు

## నెరవేరిన ఇంజనీరింగ్ కళాశాల కల
## వీసీ జగన్నాథరావు కృషికి
## అభినందనల వెల్లువ



ఎ.ఐ.సి.టి.ఇ గుర్తింపు పత్రాలను ఆవిష్కరిస్తున్న వీసీ జగన్నాథరావు

**20.07.21 (మీడియాసెల్)** ఆదికవి నన్నయ యూనివర్సిటీలోని ఇంజనీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ కోర్సులకు ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఎ.ఐ.సి.టి.ఇ.) గుర్తింపు లభించిందని ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. మంగళవారం విశ్వవిద్యాలయ ఈసీ హాల్ లో జరిగిన సమావేశంలో ఎ.ఐ.సి.టి.ఇ. గుర్తింపుకు సంబంధించిన ఆమోద పత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విశ్వవిద్యాలయ ఆమోదంతో ఇంజనీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ కోర్సులు జరిగాయని, ఇప్పుడు ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ఆమోదం కూడా లభించిందని అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం క్యాంపస్ మరియు కాకినాడ ఎం.ఎస్.ఎన్. క్యాంపస్ లలోని ఇంజనీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ కోర్సులకు ఎ.ఐ.సి.టి గుర్తింపు దక్కిందన్నారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆర్గనైజేషన్ ద్వారా లభించే ఈ గుర్తింపుతో విశ్వవిద్యాలయానికి, అధ్యాపకులకు, విద్యార్థులకు ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని చెప్పారు. విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల నిర్వహణకు, ల్యాబ్స్ మరియు వసతులకు ప్రత్యేక నిధులు సమకూర్చుకొనే అవకాశం ఉంటుందన్నారు. అధ్యాపకులకు ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ లు నిర్వహించేందుకు అవకాశం లభిస్తుందని, ఫ్యాకల్టీ అవార్డులు, ఫ్యాకల్టీ విజిటింగ్స్ వంటివి ఉంటాయ న్నారు. పరిశోధన విద్యార్థులకు మరియు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు విలువైన స్కాలర్ షిప్ లు అందు తాయన్నారు. ఎ.ఐ.సి.టి.ఇ. గుర్తింపు ద్వారా మరెన్నో ప్రయోజనాలు విశ్వవిద్యాలయం చూడ బోతుందని చెప్పారు.తరువాత ఇంజనీరింగ్ కళా శాల మరియు కాకినాడ ఎం.ఎస్.ఎన్. క్యాంపస్ ల తరుపున వీసీ జగన్నాథరావును ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ఈసీ మెంబర్స్ ఆచార్య కె.శ్రీరమేష్, డా.బి.జగన్మోహనరెడ్డి, ప్రిన్సిపాల్స్ ఆచార్య ఎస్.టేకి, డా.వి.పెర్సిస్, డా.కె.రమణేశ్వరి, విశ్వ విద్యాలయ అధికారులు ఆచార్య పి.సురేష్ వర్మ, ఆచార్య వై.శ్రీనివాస రావు, డా.ఎం.కమల కుమారి, డా.పి.వెంకటేశ్వరరావు డా.బి.కెజియా రాణి, డా.ఎ.మట్టారెడ్డి, డా.కె.వి.స్వామి, డా.డి.జ్యోతిర్మయి, డా.పి.విజయనిర్మల, డా.నూక రత్నం, డా.లత, డా.ఉమామహేశ్వరి, ఎస్.లింగారెడ్డి, ఎఫ్.ఓ.సత్యనారాయణ, ఎ.ఐ.సి.టి.ఇ. గుర్తింపుకై పని చేసిన అధ్యాపకులు విజయదుర్గ, హనుమంతు, దాసు, ఆలీ, శ్రీరామ్, నదీమ్ లు ఎ.ఐ.సి.టి.ఇ. సాధించిన వీసీ కి అభినందనలు తెలియజేసారు.



## ఎ.ఐ.సి.టి.ఇ స్పూర్తితో నాక్ గుర్తింపును సాధిద్దాం



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ఉన్నత విద్యకు ఎంతో ప్రాధాన్యతనిస్తున్నారు. వారి స్పూర్తి, మార్గదర్శకాలతో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాం. విశ్వవిద్యాలయానికి ఎ.ఐ.సి.టి.ఇ గుర్తింపు రావడంపై ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యాశాఖ అధికారులు స్పెషల్ చీఫ్ సెక్రటరీ సతీష్ చంద్ర ఐ.ఏ.ఎస్, ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రరెడ్డి మరియు ఆయా విశ్వవిద్యాలయాల ఉపకులపతులు అధికారులు శుభాకాంక్షలను తెలియజేశారు. పూర్తి స్థాయిలో విశ్వవిద్యాలయానికి అవసరమైన ఐ.ఎస్.ఓ, ఎ.ఐ.సి.టి.ఇ. వంటి గుర్తింపులను సాధించాం. ఇదే స్పూర్తితో ఈ ఏడాది నాక్ గుర్తింపును కూడా సాధించేందుకు ప్రయత్నిస్తున్నాం. ఎ.ఐ.సి.టి.ఇ సాధనలో ప్రిన్సిపాల్ డా.వి.పెర్సిస్ ప్రత్యేక శ్రద్ధ, కాకినాడ క్యాంపస్ ప్రత్యేకాధికారి డా.ఎం.కమలకుమారి డాక్యుమెంటేషన్ మరియు వారి బృంద సభ్యులు చేసిన కృషి అభినందనీయం. అలాగే ఎ.ఐ.సి.టి.ఇ. లో భాగస్వామ్యమైన విశ్వవిద్యాలయ కుటుంబ సభ్యులందరికి హృదయ పూర్వక అభినందనలు. ఎ.ఐ.సి.టి.ఇ. ద్వారా సంస్థకు, అధ్యాపకులకు, విద్యార్థులకు, పరిశోధనలకు ఎన్నో ప్రయోజనాలు ఉంటాయి. MODROB వంటి వసతుల కల్పనకు సంబంధించిన నిధులను మంజూరు చేసుకొనేందుకు అవకాశం ఉంటుంది. నన్నయ విశ్వవిద్యాలయ అభివృద్ధికి ఐ.ఎస్.ఓ, ఎ.ఐ.సి.టి.ఇ. వంటివి ప్రధాన ఘట్టాలు.

**- ఆచార్య మొక్కా జగన్నాథరావు,ఉపకులపతి.**

## ఎ.ఐ.సి.టి.ఇ. సాధనలో వీసీ కృషికి కృతజ్ఞతలు



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి ఎ.ఐ.సి.టి.ఇ. గుర్తింపును తీసుకురావడంలో వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు గారు ఎంతో కృషి చేశారు. విశ్వవిద్యాలయం అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థుల తరుపున ఎ.ఐ.సి.టి.ఇ. ని సాధించిన వీసీ కి ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేస్తున్నాం. ఆయన మార్గదర్శకంలో త్వరలోనే నాక్ గుర్తింపును సాధిస్తాం. విశ్వవిద్యాలయాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపేందుకు సమష్టిగా కృషి చేస్తాం.

**-ఆచార్య తుపాకుల అశోక్, రిజిస్ట్రార్.**

## ఎ.ఐ.సి.టి.ఇ. ద్వారా ఫ్యాకల్టీకి ఎన్నో ప్రయోజనలు



ఎ.ఐ.సి.టి.ఇ.గుర్తింపు ద్వారా ఫ్యాకల్టీకి ఎన్నో ప్రయోజనాలు ఉంటాయి. మెరుగైన బోధన పద్ధతులను, నూతన విధానాలను ఎ.ఐ.సి.టి.ఇ. ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ ద్వారా నేర్చుకోవచ్చు. మిగిలిన సంస్థలతో పోల్చితే ఎ.ఐ.సి.టి.ఇ. గుర్తింపు పొందిన సంస్థలలో అధ్యాపకులకు ప్రాధాన్యం అధికంగా ఉంటుంది. 2016వ సంవత్సరం నుండి ఎ.ఐ.సి.టి.ఇ. సాధన కోసం ఇదే టీమ్ పని చేస్తున్నప్పటికి ప్రస్తుత విశ్వవిద్యాలయ వీసీ, రిజిస్ట్రార్ ల పూర్తి సహకారంతో ఎ.ఐ.సి.టి.ఇ. ని సాధించాం.

**-ఆచార్య కొట్టి శ్రీ రమేష్ ఈసీ మెంబర్**

## వర్సిటీకి చారిత్రాత్మక ఘట్టం



విశ్వవిద్యాలయం ఆరంభించిన నాటి నుండి నేటి వరకు ఎదురు చూస్తున్న కీలక విజయాలు వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు నాయకత్వంలో అందుకుంటున్నాం. నిన్న ఐ.ఎస్.ఓ.ను సాధించాం, నేడు ఎ.ఐ.సి.టి.ఇ. ని సాధించాం, రేపు నాక్ లో మంచి గ్రేడ్ ను సాధిస్తాం. వీసీ మార్గదర్శకంలో భవిష్యత్ లో మరిన్ని విజయాలను విశ్వవిద్యాలయం చూపబోతుంది. విద్యార్థులకు, అధ్యాపకులకు, పరిశోధకులకు ఎ.ఐ.సి.టి.ఇ. సాధన శుభ పరిణామం.

**- డా.బి.జగన్మోహనరెడ్డి, ఈసీ మెంబర్**

## ఇంజనీరింగ్ కళాశాల కల నెరవేరింది



2006వ సంవత్సరంలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సులు, 2016వ సంవత్సరంలో ఇంజనీరింగ్ బి.టెక్ కోర్సులు ప్రారంభం అయ్యాయి. అప్పటి నుండి ఎ.ఐ.సి.టి.ఇ. గుర్తింపు కోసం ప్రయత్నిస్తున్నామని కానీ వీసీ జగన్నాథరావు గారు మార్గదర్శకంలో సంవత్సర కాలంలోనే ఎ.ఐ.సి.టి.ఇ. ఆమో దాన్ని సంపాదించుకోగలిగాం. ఎ.ఐ.సి.టి.ఇ. గుర్తింపుతో ఇంజనీరింగ్ కళాశాలను మరింత అభివృద్ధిలోనికి తీసుకువెళ్తాం. బి.టెక్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, బి.టెక్ డేటాసైన్స్ మరియు ఎం.టెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ వంటి కోర్సులు త్వరలో ప్రారంభిస్తాం.

**-డా.వి.పెర్సిస్, ప్రిన్సిపాల్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్.**

## ఎ.ఐ.సి.టి.ఇ. తో 43 పథకాలకు అర్హత



ఎ.ఐ.సి.టి.ఇ. గుర్తింపుతో స్టూడెంట్ డెవలప్మెంట్ స్కీమ్, ఫ్యాకల్టీ డెవలప్మెంట్ స్కీమ్, ఇన్స్టిట్యూషన్ డెవలప్మెంట్ స్కీమ్, రిసెర్చ్ డెవలప్మెంట్ స్కీమ్ వంటి నాలుగు కేటగిరీలలో 43 పథకాలకు అర్హత సాధించినట్లు. రాజమహేంద్రవరం క్యాంపస్ తో పాటు కాకినాడ ఎం.ఎస్.ఎన్. క్యాంపస్ లోని ఎంసీఏ, ఎంబీఏ కోర్సులకు ఎ.ఐ.సి.టి.ఇ. గుర్తింపు లభించింది. దానికి కృషి చేసిన వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు గారికి కృతజ్ఞతలు. 2016 నుండి ఎ.ఐ.సి.టి.ఇ. గుర్తింపు కోసం ప్రయత్నాలు చేస్తున్న వీసీ జగన్నాథరావు కృషి ఫలితంగా నేటి మా అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రుల కల నెరవేరింది.

**- డా.ఎం.కమలకుమారి, ప్రత్యేకాధికారి, ఎం.ఎస్.ఎన్. క్యాంపస్- కాకినాడ.**

## విశ్వవిద్యాలయం విలువ పెరిగుతుంది.



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలతో పాటు ఎం.బి.ఏ. కోర్సుకు కూడా ఎ.ఐ.సి.టి.ఇ. రావడం హర్షణీయం. ఎ.ఐ.సి.టి.ఇ. ద్వారా విశ్వవిద్యాలయ విలువ పెరుగుతుంది, నాక్ సాధనలో మంచి గ్రెడ్ వస్తుంది. ఇంజనీరింగ్, ఎంబీఏ వంటి విద్యార్థులు ఇంటర్వ్యూలకు వెల్లినప్పుడు ఎ.ఐ.సి.టి.ఇ. గుర్తింపు ఉన్న సర్టిఫికెట్టులకు ప్రాధాన్యతనిస్తారు. ఫ్యాకల్టీస్ కి ఎన్నో ప్రయోజనాలు ఉంటాయి. విజిటింగ్ ఫ్యాకల్టీస్ గా వెల్లడానికి ప్రత్యేక నిధులు ఉంటాయి. ఉన్నత స్థాయి ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ లలో పాల్గొనే అవకాశం ఉంటుంది. పరిశోధన విద్యార్థులకు మరింత ప్రయోజనం ఉంటుంది.

**- ఆచార్య ఎస్.టేకి, ప్రిన్సిపాల్, ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల.**

## నాణ్యత ప్రమాణాలకు ఎ.ఐ.సి.టి.ఇ. నిదర్శనం



విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు ఎంతో కృషిచేసాం. ఇప్పుడు ఎ.ఐ.సి.టి.ఇ. గుర్తింపు రావడం ద్వారా ఇంజనీరింగ్ కళాశాల ప్రాధాన్యత మరింత పెరిగింది. భారతదేశంలో ఎ.ఐ.సి.టి.ఇ. గుర్తింపు పొందిన సంస్థల జాబితాలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం చేరడం శుభ పరిణామం. ప్రపంచంలోని ఆయా దేశాల నుండి విద్యార్థులు విద్యాభ్యాసం నిమిత్తం వచ్చినప్పుడు ఎ.ఐ.సి.టి.ఇ. గుర్తింపు ఉన్న సంస్థలలో చేరతారు. ఎ.ఐ.సి.టి.ఇ. గుర్తింపు ఉన్న వాటిల్లోనే %జవీవీ% లెవిల్ ఫైవ్ కంపెనీలు ప్లెస్మెంట్ డ్రైవ్ లను నిర్వహిస్తాయి. తద్వారా విద్యార్థులకు ఉన్నత ఉద్యోగావకాశాలు లభిస్తాయి.

**- ఆచార్య పి.సురేష్ వర్మ, సీనియర్ ప్రొఫెసర్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్.**


## హృదయపూర్వక అభినందనలు



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ కోర్సులకు ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఎ.ఐ.సి.టి.ఇ.) గుర్తింపు రావడం హర్షణీయం. ఎ.ఐ.సి.టి.ఇ. సాధించిన విశ్వవిద్యాలయానికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాం. వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు కృషి, డీన్ డా.ఎం.కమలకుమారి,ఆచార్య బృందం సమష్టి ప్రయత్నాల ఫలితం ఎ.ఐ.సి.టి.ఇ. సాధన. విద్య, విజ్ఞానం, పరిశోధన వంటి కీలక అంశాలకు వీసీ ప్రాధాన్యతను ఇస్తున్నారు. దీని ఫలితంగా విశ్వవిద్యాలయం విద్యాపరమైన ప్రగతిని చూస్తుంది. తప్పనిసరిగా అతి త్వరలో నాక్ గుర్తింపును సాధిస్తారు, హెచ్.ఆర్.డి. సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తాం. విశ్వవిద్యాలయ అభివృద్దే కళాశాలల అభివృద్ధి.

**- డా.ఎన్.శేషారెడ్డి, ఆదిత్య విద్యాసంస్థల అధినేత.**

# సంపాదకీయం



# సమర్పణ

రంజాన్ వినయ విధేయతల పర్వదినమైతే బక్రీద్ దాన ధర్మాల పర్వదినం. అల్లాహ్ పంపిన ప్రవక్తల్లో ఒకరైన హజరత్ ఇబ్రహీం త్యాగానికి ప్రతీకగా జరుపుకునే పండుగ బక్రీద్. ఇస్లాం ధార్మిక ప్రసంగాల (ఖుత్బా)సారాంశం 'హృదయంలోని సత్యమే అల్లా వరకూ చేరుతుంది'

సమాజంలో పేరుకుపోతున్న రుగ్మతలనుంచి జనావళిని జాగృతపరుస్తూ సన్మార్గంలో నడిపించేందుకు అల్లాహ్ భూమండలానికి ప్రవక్తలను పంపించిన సందర్భాన్ని ఖురాన్ చెబుతోంది.

అల్లాహ్ పై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం గడపాలని మానవాళికి బోధిస్తున్న ప్రవక్తల్లో విశ్వాసాన్ని గ్రహించేందుకు అల్లాహ్ పరీక్షించిన ఘట్టం బక్రీద్ పండుగకు మూలం.

హజరత్ ఇబ్రహీం,అతని భార్య హాజీరాలకు సుదీర్ఘ కాలం తర్వాత అల్లాహ్ సంతానప్రాప్తి కలిగించారు. లేక లేక జన్మించిన కుమారుడు ఇస్మాయిల్ ను అల్లారుముద్దుగా పెంచుకుంటున్న తరుణంలో ఒకరోజు రాత్రి ఇబ్రహీం తన కుమారుడు ఇస్మాయిల్ ను అల్లాహ్ పేరిట బలిదానం చేస్తున్నట్లు కలగంటాడు. అల్లాహ్ బలిదానం కోరుతున్నారని గ్రహించి కుమారుని బలిదానం (ఖుర్బాని)ఇచ్చేందుకు సిద్ధపడతాడు. ఇస్మాయిల్ కూడా అందుకు అంగీకరించాడు. వారి త్యాగ నిరతికి మెచ్చుకున్న అల్లాహ్ చివరి క్షణంలో వధ్య స్థానంలో ఇస్మాయిల్ ను తప్పించి ఒక పొట్టేలును ప్రత్యక్షపరుస్తారు. దాని గొంతు తెగి అల్లాహ్ మార్గంలో అది ఖుర్బాన్ అవుతుంది. ఇబ్రహీం త్యాగ నిరతికి మెచ్చిన అల్లాహ్ ఆరోజునుంచీ ఈదుల్ అజ్ హా(బక్రీద్)పండుగను కొనసాగించాలని నిర్దేశించినట్లు ఇస్లాం చెబుతోంది.

పేదలకు దానం ఇవ్వటం అనేది అంతర్లీనమైన భావన. ఖుర్బాని అంటే దానం,త్యాగం. సమర్పణ ద్వారా దైవ సాన్నిధ్యాన్ని పొందటం వంటిది అంతస్సారం.


రంజాన్, బక్రీద్ పర్వదినాలు ఈ సమాజానికిచ్చే సందేశమేమిటంటే.....

వర్షాలు కురవాలి. వాగులు, వంకలు నిండాలి. పొలాలు పచ్చపచ్చగా నవ్వాలి. కార్మిక కర్షక జనావళికి కడుపు నిండాలి. పేదవారికి ఊపిరందాలి. 'నా' అనే భావంలోంచి 'మనం' అనేది మొలకెత్తి మహావృక్షం కావాలి. స్వార్థపు గోడలు నిట్టనిలువునా కూలిపోవాలి. పరులకోసం చేసే త్యాగాలు హిమాలయాలవ్వాలి. చిన్నోళ్లు,పెద్దోళ్ళు, ఇంటివాళ్ళు, ఇరుగుపొరుగు వాళ్ళు అందరూ ఆనందంగా ఉండాలి.

ఇన్షా అల్లాహ్...!!!

# వీసీలతో విద్యాశాఖ ఉన్నతాధికారుల సమీక్ష

**24.07.21 (మీడియాసెల్)** ఆంధ్రప్రదేశ్ లోని అన్ని విశ్వవిద్యాలయాల ఉపకులపతులతో విద్యాశాఖ ఉన్నతాధికారులు ఆన్లైన్ లో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారని, ఉన్నతవిద్యకు సంబంధించిన కీలక అంశాలపై చర్చ జరిగిందని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతిఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. దీనికి సంబంధించిన వివరాలను శనివారం వీసీ జగన్నాథరావుతెలియజేశారు. విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పెషల్ చీఫ్ సెక్రటరీ సతీష్ చంద్ర ఐ.ఏ.ఎస్,ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రరెడ్డి మరియు రాష్ట్రంలోనిఅన్ని విశ్వవిద్యాలయాల వీసీలు, అధికారులు ఈ సమావేశంలో హాజరయ్యారని అన్నారు. సెప్టెంబర్ నెలాఖరికి పరీక్షలు అన్ని పూర్తి చేసి అక్టోబర్ నుండి నూతన విద్యాసంవత్సర తరగతులనుప్రారంభించే విధంగా విశ్వవిద్యాలయాలను ఒకే విధమైన ప్రణాళికను రూపొందించాలని సూచించారన్నారు. రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలకు పీజీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ను మరియు కామన్ రీసెర్చ్ సెట్ ను నిర్వహించేందుకు ఉన్నత విద్యశాఖ సిద్ధమవుతుందన్నారు. ఇప్పటివరకూ జరిగినఆన్ లైన్ క్లాసులకు సంబంధించిన టైం టేబుల్ ను, డేటాను, లింకులను విభాగాలవారిగా పరిశీలించనున్నట్లు తెలిపారు. ఆన్ లైన్ క్లాసులను సమగ్రంగా నిర్వహించని అధ్యాపకులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారన్నారు. అలాగే జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన వంటి విద్యాపథకాలను వినియోగించుకుంటు నాణ్యమైన వసతులు లేకుండా, ఆన్లైన్ తరగతులు నిర్వహించకుండా, అధ్యాపకులను తొలగించిన కళాశాలలనుగుర్తించి వాటిపై చర్యలు తీసుకోవాలని తెలియజేసారన్నారు. కోవిడ్ నిబంధనలను కట్టుదిట్టంగాపాటిస్తూ పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించి నూతన విద్యాసంవత్సరానికి అవసరమైన ఏర్పాట్లనుసిద్ధం చేసుకోవాలని సూచించారన్నారు.




విద్యాశాఖ ఉన్నతాధికారుల సమీక్ష సమావేశ దృశ్యం

# కమ్యూనికేషన్లో నెట్ వర్కింగ్ అభివృద్ధి

**వీసీఆచార్య మొక్కా జగన్నాథరావు**

ప్రస్తుత కాలంలో ప్రతీ ఒక్కరు వైర్ లైస్ కమ్యూనికేషన్ ను ఉపయోగిస్తున్నారని, భవిష్యత్ కాలంలో వీటి ప్రాధాన్యత మరింత పెరుగుతుందని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం మరియు పెంటెక్ సోల్యూషన్స్ చెన్నై సంయుక్త ఆధ్వర్యంలో "కమ్యూనికేషన్ లో నెట్వర్కింగ్ మెరుగుదలలు" అనే అంశంపై నేషనల్ వెబినార్ ను నిర్వహించారు. కోర్సు కోఆర్డినేటర్ఎ.విజయదుర్గ కన్వీనర్ గా వ్యవహరించగా ప్రిన్సిపాల్ డా.వి.పెర్సిస్ అధ్యక్షత వహించికార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వీసీ జగన్నాథరావు హాజరై మాట్లాడుతూ నెట్ వర్కింగ్ ద్వారా సమాజానికి అవసరమైన చాలా సమస్యలను పరిష్కరించవచ్చుననిఅన్నారు. సమాచార వ్యవస్థ 4జి నుండి 6జి వరకు పెరిగిందని తక్కువ సమయంలో ఎక్కువ సమాచారాన్ని సులభంగా అందుకోగలుగుతున్నామని తెలిపారు. ప్రస్తుతం ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింతఅభివృద్ధి చేసుకుంటూ సమాజానికి ఉపయోగపడే విధంగా భావి పరిశోధకులు కృషి చేయాలన్నారు. ఇటువంటిసాంకేతిక విజ్ఞానం ద్వారా వాతావరణంలో ఉండే విషపదార్థాలను గుర్తించడం నుండి అటవీ ప్రాంతాల్లోని జంతువుల జాడలను, టెరరిస్టుల సంచారాలను తెలుసుకోవచ్చునని చెప్పారు. రిసోర్స్ పర్సన్పెంటెక్ సోల్యూషన్స్ చెన్నై సీనియర్ ప్రాజెక్ట్ ఇంజనీర్ ఆర్.జిష్ణు మాట్లాడుతూ కమ్యూనికేషన్లో నెట్ వర్కింగ్ మెరుగుదలకు సంబంధించిన కీలక అంశాలను వివరించారు. రాబోయే రోజుల్లో నెట్ వర్కింగ్ లో వస్తున్న నూతన విధానాలను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ఆచార్య టి.అశోక్, ప్రిన్సిపాల్ డా.వి.పెర్సిస్, కన్వీనర్ ఎ.విజయదుర్గ, కోఆర్డినేటర్ బాలకృష్ణ మరియు అధ్యాపకులు ఆయా రాష్ట్రాల నుండి పరిశోధకులు, విద్యార్థులు అధ్యాపకులుపాల్గొన్నారు.




# ఐదురోజుల అంతర్జాతీయ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్

**నన్నయ వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు**

**22.07.21 (మీడియాసెల్)** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎన్.ఎస్.ఎస్. విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేది నుండి 30 తేది వరకూ ఐదు రోజుల అంతర్జాతీయ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ను నిర్వహిస్తున్నామని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. గురువారం విశ్వవిద్యాలయంలో ఎఫ్.డి.పి. బ్రోచర్ ను వీసీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేది నుండి 30వ తేది వరకూ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ను నిర్వహిస్తున్నామని అన్నారు. "బ్లాక్ చెయిన్ దరఖాస్తులు, కేసులు మరియు అవకాశాలను ఉపయోగించడి" అనే అంశంపై జరిగే ఈ కార్యక్రమానికి కన్వీనర్ గా ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ డా.బి.కెజియారాణి వ్యవహరిస్తున్నారని చెప్పారు. ఈ ఐదు రోజుల ఎఫ్.డి.పి. లో ప్రధాన వక్తలుగా జూలియన్ గోర్డాన్, వి.పి. ఎపిఎసి, హైపర్ లెడ్జర్, ఆండ్రియా ప్రోసినోన్ గౌరవ సభ్యుడు, కెనడియన్ బ్లాక్ చెయిన్ అసోసియేషన్, అరవింద్ ఓరుగంటి ఉపాధ్యక్షుడు బ్లాక్ చెయిన్ ఐ.డి.ఎస్.ఇంక్, దీపక్ అగర్వాల్ సీనియర్ మేనేజర్ ఇన్వెట్ ఇంక్, జయప్రకాష్ ప్రిన్సిపాల్ సాఫ్ట్ వేర్ ఇంజనీర్ ఒరాకిల్ ఇండియా వంటి ప్రముఖులు హాజరై ఉపన్యసిస్తారని చెప్పారు. ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ కు సంబంధించిన వివరాలను యూనివర్సిటీ వెబ్ సైట్ లేదా ఎన్.ఎస్.ఎస్. విభాగాన్ని సంప్రతించవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా.బి.కెజియారాణి, ప్రిన్సిపాల్స్ ఆచార్య ఎస్.టేకి, డా.వి.పెర్సిస్, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ అధికారులు డా.పద్మవల్లి,రాజమణి, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.




బ్రోచర్ను ఆవిష్కరిస్తున్న వీసీ జగన్నాథరావు




## ప్రతిభా వాణి

# కోపర్నికస్



సూర్యకేంద్ర సిద్ధాంతాల నమూనాలను, సిద్ధాంతాలను, ఇతని కంటే ఎన్నో వందల ఏండ్లకు మునుపే ఆర్యభట్టు, ఒమర్ ఖయ్యాంలు, ప్రతిపాదించారు, కాని, గ్రహాల కదలికలు ఆధారంగా గ్రహాలు సూర్యుని చుట్టూ తిరుగుతున్నాయని మొట్టమొదట నిరూపించింది ఇతనే. భూమి తన అక్షం పైనే తిరుగుతుందని అందువల్లే రాత్రి,పగలూ ఏర్పడుతున్నాయని తెలిపాడు. భూభ్రమణ,పరిభ్రమణాల వల్లే శీతోష్ణ స్థితులు, ఋతువులు మారుతున్నాయని గ్రహించాడు. ఈ విషయాలన్నీ వాస్తవాలే అయినా వాటిని బయట పెట్టడానికి కోపర్నికస్ కు ధైర్యం చాలలేదు. ఎందువలననగా అప్పట్లో ఎవరూ ఇతన్ని నమ్మలేదు. కొన్ని గ్రంథాలలో సూర్యుడే భూమి చుట్టూ తిరుగుతున్నాడని వ్రాసిఉంది.

"ఖగోళ శాస్త్రాన్నే తలక్రిందులుగా చేస్తున్న మూరు?డు కోపర్నికస్" అని మార్టిన్ లూథర్ దూషించాడు కూడా. అయినప్పటికీ కోపర్నికస్ అంతిమ దశలో తాను సేకరించిన,తెలుసుకున్న వివరాలన్నింటిని గ్రంథంగా అచ్చు వేయించి పోప్ గా ఉన్న మూడవ పాల్ కు అంకితం చేశాడు. ఇది జర్మనీలో ఉన్న న్యూవెంబర్గ్ లో ప్రచురితమైంది. ఈ పుస్తకంలోని అంశాలు సంఘ విద్రోహాన్ని సూచిస్తాయేమోనన్న భయంతో ప్రచురణ కర్తలు "దీనిని విజ్ఞాన గ్రంథంగా పరిగణించగూడదు" అని ముందుగానే చెప్పుకున్నాయి. కాని ఈ విషయం తెలియకుండానే 1543 మే 21లో కోపర్నికస్ కన్నుమూశాడు.

కోపర్నికస్ కంటే కొన్ని శతాబ్దాల ముందు ఎంతోమంది భారతీయ, గ్రీకు, ముస్లిం శాస్త్రవేత్తలు సూర్యకేంద్రక సిద్ధాంతాన్ని గురించి ప్రస్తావించినా ఇతని రచనల్లో సూర్యకేంద్రక సిద్ధాంతాన్ని, సైద్ధాంతికంగా నిరూపించడంతో ప్రాధాన్యం సంతరించుకున్నాడు. దీంతో ఆధునిక సైన్సులో కోపర్నికస్ విప్లవం ఆరంభమైంది. కోపర్నికస్ అందించిన ఈ వివరాలే తరువాత రంగంలోకి దిగిన టైకో బ్రాహి, కెప్లర్, గెలీలియో, న్యూటన్, ఐన్ స్టైన్ వంటి మహామహులకు పునాది రాళ్ళుగా నిలిచాయి.

# గ్రామాభివృద్ధే లక్ష్యంగా సర్పంచ్‌లు పనిచేయాలి

### నన్నయలో ప్రారంభమైన సర్పంచ్ ల శిక్షణ తరగతులు

### వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు




సమావేశంలో మాట్లాడుతున్న వీసీ జగన్నాథరావు

**22.07.21** (మీడియా సెల్) గ్రామాభివృద్ధి లక్ష్యంగా సర్పంచులు పనిచేయాలని, గాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్యాన్ని సర్పంచ్ లు సాకారం చేసి ఆదర్శంగా నిలవాలని ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. రాజమహేంద్రవరం డివిజన్ పరిధిలోని నూతనంగా ఎంపికైన సర్పంచులకు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం సెమినార్ హాల్ లో తొమ్మిది రోజుల శిక్షణ తరగతులను ఏర్పాటు చేసారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు, సబ్ కలెక్టర్ ఎస్.ఇలాక్కియా ఐ.ఎ.ఎస్. లు ముఖ్య అతిథులుగా హాజరై గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వీసీ మాట్లాడుతూ గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలని గ్రామాభివృద్దిలో సర్పంచ్ ల పాత్ర ఎంతో కీలకంగా ఉంటుందని దానిని సద్వినియోగం చేసుకుంటూ గ్రామప్రజలకు ఆదర్శంగా నిలవాలన్నారు. గ్రామప్రజల సంక్షేమమే ధ్యేయంగా, గ్రామాభివృద్ధే లక్ష్యంగా ప్రణాళికబద్దంగా గ్రామాలను అభివృద్ధి చేయాలని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో అమలులోనికి తీసుకురావడంతో పాటు గ్రామాలలో నూతన ఆవిష్కరణలకు యువ సర్పంచ్ లు పాటుపడాలన్నారు. స్వీయ ప్రయోజనలను పక్కన పెట్టి ప్రజా ప్రయోజనాలకు ప్రాధాన్యతలివ్వాలని, సమాజ సేవలో బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని చెప్పారు. ముఖ్యంగా గ్రామాల్లో విద్య, ఆరోగ్యం, మౌళిక వసతులు కల్పించేందుకు మరియు గ్రామీణ యువతను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్యం నూతన సర్పంచ్ ల ద్వారా సాకారం కావాలని, గ్రామాభివృద్ధిలో ఆదర్శ సర్పంచ్ లు గా నిలవాలని సూచించారు. సబ్ కలెక్టర్ ఎస్.ఇలాక్కియా, ఐ.ఎ.ఎస్ మాట్లాడుతూ రాజమహేంద్రవరం డివిజన్ పరిధిలోని నూతనంగా ఎంపికైన సర్పంచ్ లకు శుభాకాంక్షలను తెలియజేసారు. శిక్షణ కార్యక్రమాలను సర్పంచ్ లు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని, గ్రామాలలో సమర్ధవంతమైన పరిపాలనను అందించాలని అన్నారు. నవరత్నాలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలందరికి అందే విధంగా చూడాలని చెప్పారు. గ్రామాల్లోని సమస్యలపై దృష్టి సారించి వాటిని పరిష్కిరించాలని చెప్పారు. సర్పంచులు గ్రామ పంచాయితీలలో నిర్వహించాల్సిన విధులు, బాధ్యతలను ఈ శిక్షణ తరగతులు ద్వారా తెలిసుకొని వాటిని ఆచరిస్తూ గ్రామాభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. రాజమహేంద్రవరం డివిజన్ పరిధిలోని 13 మండలాలలోని నూతనంగా ఎంపికైన సుమారు 200 మంది సర్పంచులకు కొవిడ్ నిబంధనలను పాటిస్తూ మూడు రోజుల చొప్పున తొమ్మిది రోజుల శిక్షణ తరగతులను విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్నామని డి.ఎల్.పి.ఓ. జె.సత్యనారాయణ తెలిపారు. వసతులతో కూడిన ఈ శిక్షణ తరగతులలో మొదటి మూడు రోజులు ఆలమూరు, కపిలేశ్వరం, కె.గన్నవరం పరిధిలోని గ్రామసర్పంచ్ లు హాజరయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఆఫీసర్ కె.రత్నకుమారి, డి.ఎల్.పి.ఓ. జె.సత్యనారాయణ, ఎం.పి.డీ.ఓ.లు కె.రామారావు, ఎన్.వి.వి.ఎస్.మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# 26న నన్నయలో ప్లేస్మెంట్ డ్రైవ్

### వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు

**23.07.21** (మీడియా సెల్) ఆదికవి నన్నయ యూనివర్సిటీ రాజ మహేంద్రవరం క్యాంపస్ లో ఈ నెల 26వ తేదిన ప్లేస్మెంట్ డ్రైవ్ 2021 నిర్వహిస్తున్నామని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు తెలిపారు. విశ్వవిద్యాలయంలో శుక్రవారం దీనికి సంబంధించిన వివరాలను వీసీ తెలియజేశారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో విటైగర్ సిస్టమ్స్ ఇండియ ప్రైవేట్ లిమిటెడ్ వారు ప్లేస్మెంట్ డ్రైవ్ ను నిర్వహిస్తున్నారని అన్నారు. బిటెక్, బిఈ, ఎంటెక్, ఎంసిఏ(సిఎస్ లేదా ఐటి విద్యార్థులు)తో పాటు ఎంబిఏ, బిసిఏ, బిబిఎం విద్యార్థులు హాజరు కావచ్చునని తెలిపారు. విటైగర్ సిస్టమ్స్ ఇండియ ప్రైవేట్ లిమిటెడ్‌లో మార్కెటింగ్ మేనేజర్, గ్రాఫిక్ డిజైనర్, వెబ్ డిజైనర్, సాఫ్ట్ వేర్ డెవలప్పర్, బిజినెస్ ఎనలిస్ట్ వంటి వివిధ పోస్టులను భర్తీ చేయనున్నారని తెలిపారు. వ్రాతపరీక్ష, ప్రత్యేక ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందని చెప్పారు. ఎంపికైన అభ్యర్థులకు 16 నుండి 18 వేల రూపాయలు అందించి శిక్షణ ఇస్తారని శిక్షణ అనంతరం నెలకు 20 నుండి 24 వేల రూపాయలు అందిస్తారన్నారు. యూనివర్సిటీ స్కిల్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్ డా.బి.జగన్మోహనరెడ్డి కన్వీనర్‌గా వ్యవహరించి ప్లేస్మెంట్ డ్రైవ్‌ను నిర్వహిస్తారన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, విటైగర్ సిస్టమ్స్ ఇండియ ప్రైవేట్ లిమిటెడ్ హెచ్.ఆర్ విద్యాదేవరాజ్ బృందం హాజరవుతారని అన్నారు. అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ ప్లేస్మెంట్ డ్రైవ్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.




# మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

### వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు

**23.07.21** (మీడియా సెల్) మహనీయులను ఆదర్శంగా తీసుకొని సమాజాభివృద్ధికి పాటుపడాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. శుక్రవారం విశ్వవిద్యాలయంలో లోకమాన్య బాలగంగాధర తిలక్ మరియు చంద్రశేఖర్ ఆజాద్ ల జయంతి వేడుకలను నిర్వహించారు. వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు వారిరువురి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ "స్వరాజ్యం నా జన్మహక్కు దానిని సాధించి తీరుతాను" అంటూ దేశ ప్రజలను స్వాతంత్ర్య ఉద్యమంలో నడిపిన గొప్ప నాయకుడు లోకమాన్య బాలగంగాధర తిలక్ అని అన్నారు. "నా పేరు ఆజాద్ నా తండ్రి పేరు స్వాతంత్యం, నా ఇల్లు జైలు" అని దేశం కోసం ప్రాణాలను అర్పించిన వీరుడు చంద్రశేఖర్ ఆజాద్ అని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానీయులు ప్రాణాలను త్యాగం చేశారని వాటి ఫలాలను నేడు మనం అనుభవిస్తున్నామని చెప్పారు. అటువంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని సమాజాభివృద్ధి కోసం, పని చేస్తున్న సంస్థ అభివృద్ధి కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలని సూచించారు. జాతీయోద్యమ నాయకులకు, వీరులకు ఘన నివాళిని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ప్రిన్సిపాల్స్ డా.వి.పెర్సిస్, డా.కె.సుబ్బారావు, విశ్వవిద్యాలయ అధికారులు డా.ఎ.మట్టారెడ్డి, డా.పి.వెంకటేశ్వరరావు, డా.బి.కెజియారాణి, డా.ఎం.గోపాలకృష్ణ, ఎస్.లింగారెడ్డి, ఎఫ్.ఓ.సత్యనారాయణ, జి.చంద్రకళ తదితరులు పాల్గొన్నారు..



తిలక్, ఆజాద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వీసీ

# మైక్రోసాఫ్ట్ టీమ్స్ లో ఆన్ లైన్ తరగతులు

## రిజిష్ట్రార్ ఆచార్య టి.అశోక్

**24.07.21 (మీడియాసెల్)** వర్చువల్ సమావేశాలు మరియు తరగతులు నిర్వహించేందుకు మైక్రోసాఫ్ట్ టీమ్స్ శక్తివంతమైన సాధనాలని రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ అన్నారు. ఉన్నత విద్యాశాఖ మరియు ఉపకులపతి ఆదేశాలను అనుసరించి విశ్వవిద్యాలయంలో మైక్రోసాఫ్ట్ టీమ్స్ వారు ఫ్యాకల్టీ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ హాజరై మాట్లాడుతూ ఆన్ లైన్ తరగతులు, ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్, వెబినార్ల నిర్వహణ వంటివి వివిధ యాప్స్ ద్వారా నిర్వహిస్తున్నామని దానికి భిన్నంగా ఒకే ఆన్ లైన్ ప్లాట్ ఫారం ద్వారా నిర్వహించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. మైక్రోసాఫ్ట్ టీమ్స్ లో ఎక్కువ ఫ్యూచర్స్ ఉన్నాయని తరగతుల నిర్వహణకు, వెబినార్లుకు, వర్క్ షాప్ లు మరియు ఆన్ లైన్ సమావేశాలు వంటివి నిర్వహించడంలో సౌలభ్యంగా ఉంటుందని అన్నారు. విశ్వవిద్యాలయంలోని అధ్యాపకులకు మైక్రోసాఫ్ట్ టీమ్స్ ఈమెయిల్స్ ను ఇచ్చామని వాటిని ఉపయోగించి వర్చువల్ కార్యక్రమాలను నిర్వహిస్తారని చెప్పారు. మైక్రోసాఫ్ట్ టీమ్స్ పనితీరు, వాటి ఉపయోగాలను కె.వి.ఆర్.ఎస్.ఎస్ గ్రూప్ ఫౌండర్ కె.వెంకటేశ్వరరెడ్డి వివరించారు. కన్వీనర్, వెబ్ మాస్టర్ మంచెం శ్రీనివాసరావు యూనివర్శిటీలోని మైక్రోసాఫ్ట్ టీమ్స్ వర్చువల్ సమావేశాలను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



# అయిన్ ర్యాండ్ - ది ఫౌంటెన్ హెడ్


## పుస్తకం



అయిన్ ర్యాండ్. ఆనందో్బ్రహ్మ (ఆబ్జెక్టివిజం), వ్యక్తిత్వవాదం (ఇండివిడ్యువాలిటీ) అనే అంశం తెలిసిన ప్రతి ఒక్కరికి అయిన్ ర్యాండ్ ఆనందో్బ్రహ్మ తెలియకుండా ఉండదు. 20వ శతాబ్ది ఆంగ్ల సాహిత్యంలో పేరెన్నికగన్న తత్త్వశాస్త్రవేత్తల్లో ఆమె ఒకరు.ఆమె ఒక విలక్షణ రచయిత్రి.తన రచనల ద్వారా ఎందరో గొప్పవారి నుండి సామాన్యుని వరకు అందరినీ ప్రభావితం చేసిన మహిళ.అస్తవ్యస్తంగా మారిన ఈ సమాజంలో ముసుగేసుకున్న మానవత్వాన్ని అర్ధనగ్నంగా నడిరోడ్డు మీద నిలబెట్టిన ఏకైక తత్వశాస్త్రం వ్యక్తిత్వ వాదం దీనినే సాధారణంగా ఆనందో్బ్రహ్మ అంటారు. ఈ తత్వశాస్త్రాన్ని ఈమె ప్రపంచానికి పరిచయం చేశారు. 1905 లో ఫిబ్రవరి 2న రష్యాలో సెయింట్ పీటర్స్ బర్గ్ లో జన్మించారు. ఆమెది సాధారణ మధ్యతరగతి కుటుంబం. ఆమె పూర్తి పేరు అలీసా జినోవినా రొసెన్ బామ్. చిన్నప్పటి నుండీ సాహిత్యం అంటే విపరీతమైన ఇష్టం. హై స్కూల్ చదువుకునే సమయానికే విక్టర్ హ్యూగో ఆమె అభిమాన రచయిత. 1924లో పెట్రగాడ్ విశ్వవిద్యాలయంలో చరిత్ర, తత్వశాస్త్రం అధ్యయనం ద్వారా ఆమె పట్టభద్రురాలు అయింది.స్క్రీన్ ప్లే రైటింగ్, చలనచిత్ర కళను అధ్యయనం చేయటానికి స్టేట్ ఇనిస్టిట్యూట్ లో చేరారు. 1925లో అమెరికాలో బంధువులను చూడటానికి విజిటింగ్ వీసాను పొందారు. అక్కడ ఉన్న అత్యున్నత అవకాశాలను చూశాక అక్కడే ఉండిపోవాలని నిర్ణయించుకుని హాలీవుడ్ చిత్రాలకు స్క్రీన్ ప్లే రైటర్ గా మారారు. 1927లో ది కింగ్ ఆఫ్ కింగ్స్ అనే సినిమాకి పని చేస్తూ ఆ సినిమాలో నటిస్తున్న ఫ్రాంక్ ఒ కార్నర్ ని ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. 1931లో అమెరికా పౌరసత్వం పొందారు. ద ఫౌంటైన్ హెడ్ అనే పుస్తకాన్ని 1936లో ప్రారంభించారు. 1943లో ఈ పుస్తకం ప్రచురించబడింది.ఈ పుస్తకాన్ని చదివేటప్పుడు ప్రపంచాన్ని రచయిత్రి కళ్ళతో చదివి,ఆలోచించినప్పుడు మాత్రమే మనకి పూర్తిగా అర్థం అవుతుంది. ఈ పుస్తకం ద్వారా అన్వయాత్మక తత్వం బోధపడుతుంది.అలా ఆలోచింపచేస్తారు మనల్ని రచయిత్రి.ఆంగ్లంలో ఉన్న ఈ నవలని డాక్టర్ రెంటాల శ్రీవెంకటేశ్వర రావు గారు తె లు గు లో ని కి అనువాదం చేశారు. 2019లో గోదావరి ప్రచురణల వారు ప్రచురించారు.


తన ఫిలాసఫీ నిజ జీవితంలో ఒక వ్యక్తి పాటిస్తే అతనికి ఎదురయ్యే దెబ్బలు, అవమానాలను అతను ఎలా ఎదుర్కోవాలో అలా ఎదుర్కోవటానికి ఎలాంటి మైండ్ సెట్ ని ఏర్పరుచుకోవాలో ఈ పుస్తకంలో తను నమ్మిన ఐడియల్ మ్యాన్ హొవార్డ్ రోర్క్ ద్వారా ప్రపంచానికి చెప్తారు ర్యాన్డ్. సరికొత్త తాత్త్వికతని ఈ పుస్తకం ద్వారా ఆమె పరిచయం చేశారు. తన తత్వాన్ని సజీవంగా రూపు కట్టించడానికి ఎన్నో జీవితాలను, ప్రత్యేక ప్రపంచాలను సృష్టించి ది ఫౌంటెన్ హెడ్, అట్లాస్ ష్రగ్గెడ్ నవలను విడుదల చేశారు.

ఆనందో బ్రహ్మ అంటే "నీకోసం నువ్వు బ్రతకటం. నీ సంతోషం కోసం బ్రతకడం. ఇంకొకర్ని నీకోసం బ్రతకమని అడక్కు" చాలా కాంప్లెక్స్ తో కూడుకున్న నిజం ఇది. ఇప్పటి వరకు ఉన్న అన్ని సిద్ధాంతాలు ఎలా బ్రతకాలో మాత్రమే చెబుతాయి. అవన్నీ నిజం మీద కాకుండా భావోద్వేగాల మీద ఆధారపడి ఉంటాయి." నీ జీవితం నీ స్వార్థ ప్రయోజనాల కొరకు ఆడుతున్న ఒక ఆట" అంటారు ర్యాండ్.భర్త 1979లో చనిపోగా ఆమె 1982లో న్యూయార్క్ నగరంలో తుది శ్వాస విడిచారు. ర్యా%శీ%డ్ ప్రతిపాదించిన ఈ ఫిలాసఫీ వచ్చి 80 సంవత్సరాలు గడుస్తోంది. ఇప్పటికీ ఈ పుస్తకం ప్రసిద్ధి చెందటానికి ఇప్పుడు తెలుగులో రావటానికి ఆమె వ్యక్తపరచిన అద్భుతమైన ఆలోచనా విధానం వ్యక్తివాదం. ఇది తెలుసుకోవడానికి ఆమె పుస్తకాల్ని తప్పనిసరిగా చదివి తీరాల్సిందే.





– యం.సాహితి,ప్రభుత్వ మహిళా కళాశాల, గుంటూరు.

# బాపు కార్టూన్




వానాకాలం

# గురు పౌర్ణమి



"వ్యాసోచ్ఛిష్టం జగత్సర్వం" అని, ఏ మహాపురుషుడు సమస్త వ్జాయమునకు మూలమైన వారో, వేద విభాగము చేసి, అష్టాదశ పురాణములనూ, పంచమవేదమైన మహాభారతమునూ అందించి, లోకంలో జ్ఞానజ్యోతిని ప్రజ్వలింపజేసిన జగద్గురువో, ఆ వ్యాస భగవానునికి భక్తితో నమస్కరిస్తూ.... గురు పౌర్ణమి శుభాకాంక్షలతో...

- నన్నయవాణి



గ్రంథాలయపు అరల్లో
నిధులు నిద్రిస్తున్నాయ్
ముట్టుకుని చూడు...
తళుక్కున మెరుస్తాయ్!!

- ఆచార్య ఎన్. గోపి.

## మంచి మాట



కార్యసాధనకుని కల నిద్రలో వచ్చేది కాదు.
నెరవేరే దాకా నిద్ర పట్టకుండా చేసేది.

ప్రచురణ : మీడియా సెల్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం-రాజమహేంద్రవరం, ఈమెయిల్ :- nannayavani@aknu.edu.in